క్లుప్తంగా

అంకితభావంతో విధులు నిర్వహించాలి

చీరాల టౌన్: రెవెన్యూ సేవలను సత్వరంగా అందించడంతో పాటు ప్రజలకు జవాబుదారీతనంగా పనిచేయాలని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు సూచించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతూ నీటి తీరువా వసూళ్లను త్వరగా చేయడంతో పాటు అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఓటీసీ) చేయించాలన్నారు. వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చిన అర్జీలను విచారించి త్వరగా పత్రాలు మంజూరు చేయాలన్నారు. గ్రామాల వారీగా ఓటీఎస్ వివరాలు, పెండింగ్ అర్జీలపై విచారించారు. డిప్యూటీ తహసీల్దార్ సురేష్, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ అర్జున్, మండల ఆర్ఐ శేఖర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి కర్పూర ఆరాధన

చీరాల టౌన్: మండలంలోని ఈపురుపాలెం మార్కెట్ సెంటర్‌లోని శ్రీ హరిహరసుత అయ్యప్పస్వామి 42వ కర్పూర ఆరాధన మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి కర్పూర ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అరటి బోదెలతో తయారు చేసిన ప్రత్యేక మండపంలో అయ్యప్పకు గణపతి పూజ, కలశస్థాపన, హారతుల సేవ, నగరోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కర్పూర ఆరాధన సందర్భంగా భజన కచేరి ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో అయ్యప్పలు, భవానీలు, గోవింద, ఆంజనేయ స్వామి మాల ధరించిన సకల దీక్షా పరులతో పాటు భక్తులు విరివిగా పాల్గొన్నారు.

ఆర్థిక వృద్ధి సాధించండి



శిక్షణ పూర్తి చేసుకున్న వారితో మాజీమంత్రి లక్ష్మీపద్మావతి

చీరాల టౌన్: మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ఉచితంగా కుట్టు శిక్షణను నేర్చుకున్న మహిళలు వృత్తిలో రాణించి వృద్ధి సాధించాలని మాజీమంత్రి, మహిళా మండలి అధ్యక్షురాలు జాగర్లమూడి లక్ష్మీపద్మావతి సూచించారు. బుధవారం చీరాల మహిళా మండలిలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ, ధ్రువీకరణ పత్రాలను అందించారు. వాసవ్య మహిళా మండలి, ఉషా కంపెనీ, సిబ్బంది ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ, మిషన్ల పంపిణీకి చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, వితంతువులు, ఒంటరి మహిళలు 25 మంది హాజరుకాగా వారికి ఉషా కుట్టు మిషన్లు మాజీమంత్రి చేతుల మీదుగా అందించారు. కో ఆర్డినేటర్ శివయ్య, ఐడీబీఐ బ్యాంకు మేనేజర్ మానస, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ తమ్మాజీ, మేనేజర్ శ్రీనివాసరెడ్డి, ట్రైనర్ సంధ్యారాణి ఉన్నారు.

కార్మికులకు యూనిఫాం పంపిణీ

వేటపాలెం: పాపాయిపాలెం పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాంను గ్రామ ప్రత్యేక అధికారి ఐ. కాశీవిశ్వనాథ్ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రతి ఏడాది కార్మికులకు యూనిఫాంతో పాటు రెండు జతల చెప్పులు, సబ్బులు, కొబ్బరి నూనె వంటి వస్తువులు అందిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా కార్మికులకు అందించామన్నారు. కార్యదర్శి పూర్ణకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

పంట వివరాలు నమోదు చేయాలి

వేటపాలెం: మండలం పరిధిలో తుఫాన్ కారణంగా నష్టం వాటిల్లిన ప్రతి పంటను రికార్డుల్లో నమోదు చేయాలని తహసీల్దార్ అశోక్‌వర్ధన్ ఆదేశించారు. తన కార్యాలయంలో ఆర్‌బీకే సిబ్బంది, వీఆర్‌వోలతో పంట నష్టంపై బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పంట నష్టంపై క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి నివేదికలు తయారు చేయాలని సూచించారు. ఏఓ ఐ. కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ తుఫాన్ అనంతరం పంట నష్టంపై ప్రాథమిక అంచనాలు వేశాని తెలిపారు. ఆర్‌బీకే సిబ్బంది, వీఆర్ఓలు పాల్గొన్నారు.

శింగరకొండ హుండీ ఆదాయం రూ. 31.43 లక్షలు

అద్దంకి రూరల్: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో కానుకల హుండీని బుధవారం దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కించారు. హుండీలో కానుకలు రూ. 31,43,923 వచ్చినట్లు దేవస్థాన సహాయ కమిషనర్ తల్లాప్రగడ సుభద్ర తెలిపారు. ఇన్‌స్పెక్టర్ శైలేంద్ర కుమార్ పర్యవేక్షించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అద్దంకి రూరల్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎన్‌ఎంయూఏ జిల్లా సెక్రటరీ తులసీ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక డిపో గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనపర్తి వందనం బాబు, కేసీ రాజు, పుల్లారావు, భానుప్రకాష్, మందా ఆంజనేయులు పాల్గొన్నారు.

చీరాల అర్బన్: ఎన్‌ఎంయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పి.దయాబాబు, రీజనల్ నాయకులు ఎం.శ్రీనివాసరావు, కెసి రాజు ఉద్యోగులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యం

చీరాల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర స్థాయిలో పదవులు పొందిన నాయకులు అంకితభావంతో పని చేసి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు పని చేయాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సూచించారు. చీరాలకు చెందిన వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ మల్లెల లలిత, వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీగా నియమించినందుకు మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కరణం బలరాంను కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర సెక్రటరీగా నియమితులైన యాతం మధుకర్ (మేరిబాబు) చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిని ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కరణం, ఇన్‌చార్జి కరణం వెంకటేష్, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు బి.అనిల్, అరుణ్, పార్టీ నాయకులు యాతం సునీల్, రాజశేఖర్ ఉన్నారు.



గవినివారిపాలెంలో బ్రోచర్‌ను అందిస్తున్న పార్టీ నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చీరాల టౌన్: రాష్ట్రాభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రజల సంక్షేమానికి సమంగా ప్రాధాన్యతనిచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చూసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కార్పొరేషన్ చైర్మన్ జి.శ్రీనివాసరావు, రూరల్ పార్టీ అధ్యక్షులు ఎ.అంకాళరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బి.కేశవులు అన్నారు. బుధవారం గవినివారిపాలెం, తోటవారిపాలెం గ్రామ పంచాయతీల్లోని సచివాలయాల పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను రూపొందించి వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ద్వారా అందరికీ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఇంటింటికీ తిరిగి పార్టీ, ప్రభుత్వం చేస్తున్న పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. జేసీఎస్ కన్వీనర్ బి.సాంబశివరావు, పార్టీ నాయకులు బి.శివపార్వతి, కోటేశ్వరరావు, ధనుంజయ, మురళి, నారాయణ, రమేష్, శివయ్య, పద్మావతి, జ్వాల, మస్తాన్, సుబ్బారావు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే కరణం బలరాంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న యాతం మధుకర్, లలిత

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి



మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు సూచనలు అందిస్తున్న ఎమ్మెల్యే కరణం

- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కరణం

చీరాల: నియోజకవర్గంలోని చీరాల మున్సిపాలిటీ, చీరాల రూరల్, వేటపాలెం మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు సకాలంలో అందించాలని శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి అధికారులను ఆదేశించారు. బుధవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాలులో చీరాల నియోజకవర్గంలోని పంచాయతీ రాజ్, విద్యాశాఖ, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కరణం మాట్లాడుతూ నాడు–నేడు పథకంలో పాఠశాలల మరమ్మతులు, భవనాల నిర్మాణాలకు సంబంధించిన పనులను నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఇటీవల మిచాంగ్ తుఫాన్ కారణంగా నేలవాలిన విద్యుత్ స్తంభాలను పునఃనిర్మాణం చేయాలని, మరమ్మతులకు గురైన ట్రాన్స్‌ఫార్మర్లు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. గ్రామాల్లో నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్లు, ఆర్‌బీకేలు, సచివాలయాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో అధికారులు అశ్రద్ధ లేకుండా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఈఈ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ జైసన్ బాబు, పీఆర్‌డీఈ శేషయ్య, ఎంపీడీవో నేతాజీ, విద్యుత్ డీఈఈలు శ్రీనివాసరావు, జె.శ్రీనివాసులు, ఏఈలు శ్యామ్, బ్రహ్మం, భాస్కర్ ఉన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాలు అందజేత

చీరాల మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఖాళీగా ఉన్న ఆరుగురు వలంటీర్లకు నియామక పత్రాలను బుధవారం రాత్రి ఎమ్మెల్యే కరణం బలరాం అందజేశారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నూతనంగా ఎన్నికైన వలంటీర్లకు నియామక పత్రాలు అందించి నిబద్ధతతో విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే బలరాం సూచించారు. పార్టీ రూరల్ అధ్యక్షుడు అంకాళరెడ్డి, బి.సాంబశివరావు, సాంబయ్య, బుజ్జి, శివపార్వతి, అశోక్, మురళి ఉన్నారు.

ఐకమత్యంతోనే మండల సమగ్రాభివృద్ధి

యద్దనపూడి: అధికారులు, ప్రజాప్రతినిధులు ఐకమత్యంతో పనిచేసి మండల అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీపీ పులగం రజనీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలోని అభివృద్ధి పథకాలపై ప్రసంగించారు. తుఫాన్ నేపథ్యంలో మండలంలో పంటనష్టం ఎక్కువగా జరిగిందని నష్టం వివరాలను అధికారులు అంచనా వేస్తున్నారని తెలిపారు. ఏఓ ఆదినారాయణ మాట్లాడుతూ పంట వివరాలను 18 లోగా నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో తుఫాన్ వల్ల నీరు నిలిచి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. వైస్ ఎంపీపీ ఐమాల శ్యాంసన్, ఏపీఎం వెంకట్రావు, పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీహర్ష, ఆర్‌డబ్ల్యూఏస్ కాలేషా, విద్యుత్ శాఖ ఏఈ సురేష్, ఏపీఓ రమేష్‌బాబు, చిలకలూరిపేట ఆర్టీసీ కంట్రోలర్ శ్రీనివాసరావు, పశువైద్యాధికారి సురేష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దారు రవికుమార్

జగన్ కోసం పాదయాత్ర



పాదయాత్ర బృందంతో మార్టూరు నాయకులు

మార్టూరు: ఏపీకి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరో సారి గెలవాలంటూ విశాఖ జిల్లాకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు తిరుమలకు పాదయాత్రను చేపట్టారు. విశాఖపట్నం జిల్లా రావికమతం మండలం జడ్ కొత్తపట్నం గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు గాలి గణేష్ తమ బృందంతో నవంబర్ 30వ తేదీ బయలుదేరి 13 రోజుల పాదయాత్ర అనంతరం బుధవారం రాత్రికి మార్టూరు ప్రాంతానికి చేరుకున్నారు. కుల, మత పార్టీలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో సారి ముఖ్యమంత్రిగా అవ్వాలని మొక్కుకోవడం కోసం తిరుమలకు పాదయాత్ర చేపట్టినట్లు గణేష్ తెలిపారు. బృందానికి మార్టూరు మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ కాలేషావలి, స్థానిక నాయకులతో కలిసి స్వాగత ఏర్పాట్లు చేశారు. అనంతరం వీడ్కోలు పలికారు. పాదయాత్ర బృందం ప్రసాద్, ఎస్. సత్తిబాబు, ఎన్. ధర్మేంద్ర, మండల పార్టీ నాయకులు బాబూ నాయక్, సుకుంధరావు, గడ్డం మస్తాన్‌వలీ, సులేమాన్, గంగారాం, సుధాకర్ పాల్గొన్నారు.

కరణం వెంకటేష్‌ను పరామర్శించిన అద్దంకి ఇన్‌చార్జి

అద్దంకి రూరల్: ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్‌లో బెడ్ రెస్ట్ తీసుకుంటున్న చీరాల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌ను అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జిగా నూతనంగా నియమించిన పాణ్యం హనిమిరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో కరణం వెంకటేష్ ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకొని ప్రజల మధ్యకు రావాలని కోరారు. ఆయన వెంట అద్దంకి వైఎస్సార్ సీపీ నాయకులున్నారు.



కరణం వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న అద్దంకి ఇన్‌చార్జి పాణ్యం హనిమిరెడ్డి

ఉమ్మడి ప్రకాశం జిల్లా క్రాస్ కంట్రీ పోటీలు రేపు

చినగంజాం: క్రాస్ కంట్రీ పోటీలకు సంబంధించి ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్ల ఎంపిక పోటీలు శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎస్‌ఐఎస్ కోచ్ కె. అనంతకుమార్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ నిర్వహించే డిస్ట్రిక్ట్ లెవల్ క్రాస్‌కంట్రీ చాంపియన్ షిప్ కడవకుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉదయం 6 గంటలకు జరపనున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 24 నుంచి కాకినాడ సామర్లకోటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ చాంపియన్ షిప్‌కు ఉమ్మడి ప్రకాశం జిల్లా తరపున జిల్లా హడహక్ కమిటీ బాధ్యులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 8247318995, 8074992796 నంబర్లను సంప్రదించాలని కోరారు.

సంక్షిప్తంగా

మోటుపల్లిలో వైఎస్సార్ మత్స్య సాగుబడి

చినగంజాం: మండలంలోని మోటుపల్లి గ్రామంలో బలగాని విజయభాస్కర్‌రెడ్డి రొయ్యల చెరువు వద్ద బుధవారం వైఎస్సార్ మత్స్యసాగుబడి కార్యక్రమాన్ని మోటుపల్లి గ్రామ మత్స్య సహాయకురాలు కె. ప్రమీల నిర్వహించారు. చెరువులో నీటి ఉష్ణోగ్రతను ఎలా పెంచుకోవాలి, ఆక్సిజన్ లభ్యతను ఎలా పెంచాలో రైతుకు వివరించారు. అంతేకాకుండా నీటినాణ్యత పరీక్షల కోసం మత్స్యశాఖ ఏర్పాటు చేసిన దేశాయిపేటలోని ఆక్వాలాబ్ గురించి అవగాహన కల్పించారు. మెటుపల్లి గ్రామ రైతులు సాగరమిత్ర మల్లిఖార్జున నాయక్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికే వికసిత్ భారత్ యాత్ర

బల్లికురవ: భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకే ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తూ వికసిత్ భారత్ సంకల్ప యాత్రలు గ్రామ గ్రామాన ఏర్పాటు చేశారని కోఆర్డినేటర్ పోలవరపు అనుప్రసాద్ తెలిపారు. బుధవారం చెన్నుపల్లి, ముక్తేశ్వరం గ్రామంలో సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 17 పథకాలపై డిజిటల్ స్క్రీన్ ద్వారా అవగాహన కల్పించారు. రెండు గ్రామాల్లో ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఉజ్వల కనెక్షన్‌లు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు ఇ. శివపార్వతి, యం. లక్ష్మి, ఎంపీటీసీ టి. రాహేలు, బల్లికురవ ఏపీజీబీ మేనేజర్ బి. సుకుమార్, రూట్ ఆఫీసర్ విజయ్, సెక్రటరీ షేక్ బాజీ, మాజీ సర్పంచ్ కె.శంకరరెడ్డి పాల్గొన్నారు.

నష్ట పోయిన ప్రతి రైతుకు పరిహారం

జె. పంగులూరు: తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొండమూరు, పంగులూరు, జనకవరం గ్రామల్లో తుఫాన్ ప్రభావంతో నష్ట వాటిల్లిన పంటలను బుధవారం ఏఓ సుబ్బారెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తుఫాన్ వలన పంట నష్టాలను అంచనా వేసేందుకు గ్రామ స్థాయి టీంలు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 18 వ తేదీ వరకు పంట నష్టాలను పరిశీలించి వాస్తవ సాగుదారులను గుర్తించి 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం పోయిన రైతుల జాబితాను సిద్ధం చేస్తామని తెలిపారు. అనంతరం ఈ నెల 18 నుంచి 22 వ తేదీ వరకు సామాజిక తనిఖీ కోసం గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల్లో ఉంచి అభ్యంతరాలు ఉంటే పునఃపరిశీలించి 24వ తేదీ లోపు పంట వారీగా రైతులు జాబితాలను పంపిస్తామన్నారు. 2023 కాలంలో పంటలు సాగు చేసిన వారి వివరాలను పంట నమోదు చేయించున్నారు.

అద్దంకి వచ్చిన పాణ్యం హనిమిరెడ్డి సోదరులు



మాట్లాడుతున్న పాణ్యం హనిమిరెడ్డి సోదరులు

అద్దంకి రూరల్: నియోజకవర్గానికి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జిగా నియమితులైన పాణ్యం హనిమిరెడ్డి సోదరులు శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి బుధవారం అద్దంకికి విచ్చేశారు. స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. హనిమిరెడ్డి త్వరలో అద్దంకి వస్తారని అందుకు కావాల్సిన రూట్‌మ్యాప్‌ను, ఏర్పాట్లును పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు.

పావులూరులో నేత్రదానం

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని పావులూరులో పాలడుగు పాపమ్మ (105) బుధవారం మృతి చెందడంతో ఆమె బంధువులు నేత్రదానం చేశారు. భర్త పోలయ్య, కుమారులు రాఘవరావు, శ్రీనివాసరావు, సుబ్బారావు, అంగీకారంతో ఇంకొల్లు రోటరీక్లబ్ అవయవదాన కమిటీ ఆధ్వర్యంలో దాత కార్నియాలను గుంటూరు శంకర్ కంటి వైద్యశాల వైద్యులు సేకరించారు. దాత తన మరణానంతరం ఇద్దరికి చూపునిచ్చే తన నేత్రాలను దానం చేయాల్సిందిగా కోరాడు. ఇంకొల్లు రోటరీ క్లబ్ సెంట్రల్ అవయవ దాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామోహన్‌రావు, జెట్టి వెంకటేశ్వర్లు, క్లబ్ అధ్యకుడు కమలేశ్వరావు, కోశాధికారి చుండి సాంబశివరావు, మరియు సభ్యులు కుటుంబ సభ్యలను అభినందించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చీరాల రూరల్: సుదీర్ఘకాలంగా పెండింగులో ఉన్న అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని నూతనంగా ఎన్నికైన ఎయిడెడ్ జూనియర్ కళాశాలల అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గారపాటి పుష్పరాజు అన్నారు. నూతనంగా అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన పుష్పరాజుకు బుధవారం స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పుష్పరాజు మాట్లాడారు. సమస్యలు పరిష్కారం కావాలంటే ఒక సంఘం ఏర్పాటు కావాలని ఇప్పటి వరకు జూనియర్ కళాశాలలకు సంబంధించి ఎటువంటి సంఘం ఏర్పడలేదని చెప్పారు. మన సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా పనిచేస్తానని చెప్పారు. ఎంతో కాలంగా జూనియర్ కళాశాలల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లకు జగనన్న ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి శాశ్వత ప్రాతిపదికన నియమించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సమావేశం రేపు

చీరాల అర్బన్: చీరాల, ఇంకొల్లు బస్ స్టేషన్ల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాల్లో వ్యాపార నిమిత్తం 15 సంవత్సరాల పాటు స్థలం లీజు విషయమై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో శుక్రవారం ఉదయం 11 గంటలకు డిపో మేనేజర్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మేనేజర్ జె.శ్యామల బుధవారం తెలిపారు. బాపట్ల జిల్లా ప్రజారవాణాధికారి వైవీకే రెడ్డి హాజరవుతారన్నారు.

21న ఇంకొల్లులో సెమీ క్రిస్మస్

పర్చూరు (చినగంజాం): సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఈనెల 21న ఇంకొల్లు జెడ్పీ హైస్కూల్‌లో సెమీ క్రిస్మస్ పండగ నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ ప్రతినిధులు తెలియజేశారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ హాజరవుతారని తెలిపారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆమంచితో కలిసి చర్చించినట్లు తెలిసింది.

కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన

యద్దనపూడి: మండల కేంద్రమైన యద్దనపూడి ఎస్సీ కాలనీలో కల్యాణ మండపం నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సీ కాలనీ వాసులు శుభకార్యాలు చేసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ విషయాన్ని ఎంపీ నందిగం సురేష్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన రూ.40 లక్షల నిధులు మంజూరు చేశారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దారు రవికుమార్, ఈఓఆర్డీ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఐమాల శాంసన్, వైఎస్సార్ సీపీ నాయకులు చిలుకూరి కృష్ణయ్య, మున్నంగి బసివిరెడ్డి, మున్నంగి వీరయ్య, ఎస్‌కే. ఖాసిం, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కుప్ప కూలిన వంతెన

కారంచేడు: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో వచ్చిన వరదలకు నీటిలో నానిపోవడం వలన వంతెన పిల్లర్లు విరిగిపోయి వంతెన కుప్పకూలింది. మండలంలోని స్వర్ణ ఎస్సీ కాలనీ నుంచి కొమ్మమూరు కాలువ కట్టమీదకు వెళ్లేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంతెనకు బుధవారం ఈ దుస్థితి నెలకొంది. కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ వంతెనపై రైతులు, ప్రజలు వెళ్తుంటారు. కొమ్మమూరు కాలువ కట్టకు, పొలాలకు వెళ్ళేందుకు ఉపయోగకరంగా ఉండేది. ప్రస్తుతం కూలిపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. వేకువజామున సమయంలో ఈ వంతెన కూలడం వలన ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రజలంటున్నారు. కొత్త వంతెన నిర్మాణ చేపట్టి రైతులు, ప్రజల రాకపోకలకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.



స్వర్ణ వద్ద కుప్పకూలిన వంతెన

ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేయాలి

యద్దనపూడి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి మోహన్‌రావు అన్నారు. బుధవారం పూనూరు, యద్దనపూడి, జాగర్లమూడిలో క్రీడా మైదానాలను సందర్శించారు. క్రీడల నిర్వహణకు ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు పాటించాలని, క్రీడల్లో పాల్గొనే క్రీడాకారుల జాబితాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈఓఆర్డీ శ్రీనివాసరావు, ఏపీఓ రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు భాగ్యరాజు, శ్రీనివాసరావు, శరత్, ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బల్లికురవ: ప్రభుత్వ గ్రామీణ స్థాయి నుంచి యువతీ యవకులనను క్రీడల పట్ల ఆసకి చూపుతారని ప్రవేశ పెట్టిన ఆడుదాం ఆంధ్రను విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి బాల సుబ్రమణ్యం కోరారు. ఈ నెల 15 నుంచి 20 తేదీ వరకు సచివాలయాల వారీగా జరిగే క్రీడల పోటీలకు సంబంధించి బుధవారం వల్లాపల్లి, గుంటుపల్లి గ్రామాల్లో క్రీడా మైదానాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటికే సచివాలయలకు కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్‌కు సంబంధించిన కిట్లు అందాయని పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల రిజిస్ట్రేషన్ పూర్తయిందని ఎంపీడీవో బ్రహ్మయ్య తెలిపారు. క్రీడా మైదానాన్ని ఉపాధి హామీ పథక నిధులతో అభివృద్ధి పరుస్తున్నట్లు సెక్రటరీ పీఏఎస్‌ఆర్ తెలిపారు.



పూనూరులో క్రీడామైదానాలను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి మోహన్‌రావు, అధికారులు

బల్లికురవలో కోతికి అంత్య క్రియలు

బల్లికురవ: మనిషి చనిపోతే పట్టించుకోని ఈ రోజుల్లో రెండు నెలలుగా ప్రజల మధ్య తిరుగుతూ చనిపోయిన కోతికి బుధవారం అంత్రక్రియలు నిర్వహించారు. బల్లికురవలోని పొగాకుంపెనీ పరిసరాల్లో మగ కోతి తిరుగుతోంది. ఎవరినీ ఏమీ చేయకుండా పెట్టింది తినటం వల్ల ఆంజనేయ స్వామి ప్రతిరూపంగా భావించారు. బుధవారం ఉదయం అస్వస్థతకు లోనవగా స్థానికులు పశువైద్యశాలకు వెళ్లి వైద్యాధిరారి వద్దకు వెళ్లి కోతి అస్వస్థతకు గురైందని వచ్చి వైద్యం చేయాలని విన్నవించారు. వైద్యాధికారి సిబ్బందితో వచ్చి కోతిని పరీక్షించగా అప్పటికే చనిపోయింది.



బల్లికురవలో చనిపోయిన కోతికి పూజలు

క్వారీలకు బహుమతులు

బల్లికురవ: గ్రానైట్ క్వారీలో భద్రతా చర్యలతో పాటు నిబంధనలు, ప్రమాణాలు పాటించే క్వారీలకు పాయింట్‌ల కేటాయింపుతో అవార్డులు, బహుమతులు అందజేస్తారని మైన్స్‌అండ్ సేఫ్టీ భద్రతా కమిటీ సత్య సుధీర్, గోవర్ధన్ తెలిపారు. భద్రతా వారోత్సవాల్లో బుధవారం కొనిదెన రెవిన్యూలోని సాయిశ్రీనివాస, కృష్ణశాయి, కేఎస్ఆర్, సీఆర్, క్వారీల్లో భద్రతకు సంబంధించి జెండా ఆవిష్కరించారు. ఆయా క్వారీ మ్యాపులు, హద్దులు రికార్డులు, భద్రతా చర్యలు నిశితంగా పరిశీలించారు. ప్రతి కార్మికుడి చేత సక్రమంగా విధులు నిర్వహించి సురక్షితంగా ఇంటికి వెళతానన్నారు.